అభివృద్ధి పనులను వేగవంతం చేయండి

● కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, సెప్టెంబర్ 9: వర్షా కాలం నేపథ్యంలో అభివృద్ధి పనులను వేగ వంతం చేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధ వరం కృష్ణారావు అన్నారు. సోమవారం కూక ట్‌పల్లి డివిజన్ ప్రకాశ్‌నగర్ డబుల్ రోడ్డు, హెచ్‌ఎల్‌కాలనీ, వైష్ణవినగర్, అమూల్యనగర్, సాయిబాబానగర్‌లో ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ సత్యనారాయణ అధికారులతో కలిసి అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాల నీలు, బస్తీల్లో మెరుగైన వసతులు కల్పించ డమే లక్ష్యంగా అభివృద్ధి పనులను ప్రారంభి చినట్లు తెలిపారు. ఇటీవల చేపట్టిన రోడ్డు పనులు ఆసంపూర్తిగా ఉండటంతో స్థానికులు ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు. అసంపూ ర్తిగా ఉన్న.. తాగునీటి, డ్రైనేజీ పైప్‌లైన్ల పను లను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధి కారులను ఆదేశించారు. జీహెచ్‌ఎంసీ, జల మండలి అధికారులు సమన్వయంతో పనిచే స్తేనే పనులు త్వరగా పూర్తవుతాయని పేర్కొ న్నారు. కార్యక్రమంలో ఈఈ గోవర్ధర్‌గౌడ్, డీఈ బాలకృష్ణ, జలమండలి డీఈ, డివిజన్ అధ్యక్షుడు సంతోష్‌కుమార్, కార్యదర్శి ప్రభా కర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి డివిజన్‌లో అభివృద్ధి నిలిచిపోయిన పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ సత్యనారాయణ, అధికారులు

ప్రమీల కుటుంబసభ్యులకు ఎల్‌ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

ఎల్‌ఓసీ అందజేత

పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరం లాంటి దని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నా రు. సోమవారం క్యాంపు కార్యాలయంలో బాలాజీనగర్ డివిజన్ రాఘవేంద్ర కాలనీ చెందిన జి. ప్రమీలకు సీఎంఆర్‌ఎఫ్ నుంచి మంజూరైన రూ. 2లక్షల ఎల్‌ఓసీ పత్రాన్ని ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అనా రోగ్యంతో ప్రైవేటు దవాఖానల్లో చేరి.. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఆదుకుంటుందన్నారు. కార్యక్ర మంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దాతల సేవలు మరువలేనివి

● కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

● రాంరెడ్డినగర్‌లో ప్రాథమిక పాఠశాల భవనం ప్రారంభం

రాంరెడ్డినగర్‌లో మండల ప్రాథమిక పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, గ్లాండ్ ఫార్మా ఎండీ శ్రీనివాస్‌సాధు, మేనేజింట్ ట్రస్టీ రఘురామన్ తదితరులు

కుత్బుల్లాపూర్,సెప్టెంబర్ 9: సుభాష్‌నగర్ డివిజన్ రాంరెడ్డినగర్‌లో గ్లాండ్ ఫార్మా లిమి టెడ్ ఎండీ శ్రీనివాస్ సాధు, మేనేజింగ్ ట్రస్టీ కే.రఘురామన్ రూ.2 కోట్ల ఆర్థిక సాయంతో నిర్మించిన మండల ప్రాథమిక పాఠశాల భవనాన్ని సోమవారం ఎమ్మెల్యే కేపీ వివేకా నంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రైవేట్ సంస్థల నిర్వా హకులు సమాజ సేవకు ముందుకు రావడం హర్షణీయమన్నారు. మాజీ కార్పొరేటర్ బి.సురేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతులు

ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను నియోజకవ ర్గానికి చెందిన పలు స్వచ్ఛంద సంఘాల ప్రతి నిధులు, కాలనీల ప్రజలు, పార్టీ శ్రేణులు సోమవారం పేట్ బషీరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి సమస్య లపై వినతిపత్రాలను అందజేశారు. వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహ కులు పూజలకు హాజరుకావాలని ఎమ్మెల్యేను ఆహ్వానించారు.

నార్త్‌సిటీ స్కూల్‌లో ఉత్తమ గురువులకు సన్మానం

దుండిగల్ : సూరారం డివిజన్ పరిధి వెంకట్రాంనగర్‌లోని నార్త్‌సిటీ హైస్కూ ల్‌లో సోమవారం గురుపూజోత్సవం నిర్వ హించారు. ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ప్రభుత్వ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులను నార్త్‌సిటీ హైస్కూల్ ప్రిన్సి పాల్ కోలా వెంకటేశ్ ముదిరాజ్‌తో కలిసి సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే గురు వుల ఔన్నత్యాన్ని వివరించారు. కార్యక్ర మంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారా యణ, మాజీ కార్పొరేటర్ సురేశ్‌రెడ్డి,ప్రైవేట్ పాఠశాలల ప్రెసిడెంట్ రామేశ్వరరెడ్డి, శంక రయ్య, దయాకర్, శ్రీశైలం, పాఠశాల ఫౌండర్ రవీందర్ ముదిరాజ్, వివిధ పాఠశా లల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను సత్కరించిన ఎమ్మెల్యే వివేకానంద్, నార్త్‌సిటీ హైస్కూల్ ప్రిన్సిపాల్ వెంకటేశ్ ముదిరాజ్

ప్రజాసంక్షేమానికి కృషి : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

దుండిగల్, సెప్టెంబర్ 9 : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామని బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. సోమవారం కుత్బుల్లా పూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాల ప్రజలు, యువజనసంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్సీ రాజును శంభీపూర్‌లోని ఆయన కార్యాలయం వద్ద మర్యాద పూర్వకంగా కలిశారు. తమ సమస్య లను పరిష్కరించాలని కోరారు. అనం తరం ఎమ్మెల్సీ స్థానిక వినాయక మండపంలో పూజలు చేశారు.

'మెడికవర్'లో క్యాన్సర్ అవగాహన సదస్సు

కొండాపూర్, సెప్టెంబర్ 9 : హైటెక్ సిటీలోని మెడికవర్ క్యాన్సర్ ఇన్స్టిటి ట్యూట్‌లో సోమవారం మహిళల్లో అండాశయ క్యాన్సర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సును స్పోర్ట్స్ అండ్ ఫిట్‌నెస్ కన్సల్టెంట్, మెంటల్ హెల్త్ అడ్వకేట్ దీప్తి అక్కి, నటి లహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మారుతున్న జీవనశైలి, ఒత్తిడి, ఇత రత్రా కారణాలతో మహిళల్లో ఎన్నో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నా యన్నారు. వీటిల్లో క్యాన్సర్ ఒకటని, ముందస్తు స్క్రీ నింగ్ పరీక్షల ద్వారా మహిళల్లో అండాశయ క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించవచ్చ న్నారు. సరైన సమయంలో చికిత్సనం దించడం ద్వారా వ్యాధిని జయించవ చ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ప్రవీణ్ అడుసుమిల్లి, మహేశ్ డెగ్లూకర్, తది తరులు పాల్గొన్నారు.

లోన్ యాప్ వేధింపులు.. వ్యక్తి ఆత్మహత్య

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 9: లోన్‌యాప్ వేధింపులు తాళలేక ఓ వ్యక్తి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ ఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు, బాధిత కుటుంబ సభ్యులు కథనం ప్రకారం.. ఉమ్మడి వరం గల్ జిల్లాకు చెందిన వినోద్ కుమార్(35) కొన్నేండ్ల కిందట భార్యా పిల్లలతో కలిసి నగ రానికి వచ్చి చింతల్ పద్మానగర్ ఫేస్-2 సమీ పంలో శ్రీరామ్‌నగర్‌లో ఓ ఇంట్లో అద్దెకు ఉంటూ, బోయిన్‌పల్లిలో ప్రైవేట్ సంస్థలో జాబ్ చేస్తున్నాడు. ఇటీవల అతడి తండ్రి శంకర్‌రావు అనారోగ్యంతో ఉండటంతో ఆస్పత్రి ఖర్చు కోసం సుమారు రూ.4 లక్షల వరకు అప్పు చేశాడు. దీనికి తోడు అతడు పనిచేస్తున్న జాబ్ జీతం డబ్బులు కూడా మూడు నెలలుగా సరిగా రావడం లేదు. కుటుంబ అవసరాలు, ఇతర ఖర్చులకు ఆర్థిక ఇబ్బందులు మొదలయ్యాయి.

కొన్ని రోజుల కిందట భార్య మంజూషదే వికి తెలియకుండానే ఆమె సెల్‌ఫోన్ నుంచి లోన్‌యాప్ ద్వారా నగదును తీసుకున్నాడు. లోన్ తీసుకునే సమయంలో భార్యతో దిగిన సెల్ఫీ ఫొటో లోన్‌యాప్‌లో పెట్టాడు. ఆ తర్వాత ఆ యాప్‌ను సెల్‌ఫోన్ నుంచి డిలీట్ చేశాడు. దీంతో అతడి భార్యకు ఎలాంటి అనుమానం రాకుండా లోన్‌యాప్‌ను నెల నెలా సరిచేసుకుంటూ వచ్చాడు. ఈ నెల 8న పెళ్లి రోజుతో పాటు వినాయక చవితి పండుగ ఉండటంతో యూసుఫ్‌గూడలో ఉంటున్న సోదరుడి ఇంటికి భార్యా ఇద్దరు పిల్లలను పంపించాడు. తాను తర్వాత వస్తానంటూ వారితో చెప్పాడు. మధ్యాహ్నం తర్వాత లోన్ యాప్ నుంచి అనేక మార్లు ఫోన్లు వచ్చాయి. ఫోన్‌కాల్స్‌కు సమాధానం ఇవ్వకపోడంతో యాప్ నిర్వాహకులు అతడి కుటుంబసభ్యు లకు ఫోన్‌చేసి లోన్ డబ్బు రూ.2300 చెల్లిం చాలని వేధింపులకు గురి చేశారు. లోన్ విషయం కుటుంబ సభ్యులకు తెలిసింది. అంతటితో ఆగకుండా అతడి భార్య ఫొటోను మార్ఫింగ్ చేసి స్నేహితులు, కుటుంబసభ్యు లకు పంపించారు.

దీనిపై కుటుంబ సభ్యులు వినోద్‌ను ప్రశ్నించి.. విషయం తెలుసుకున్నారు. అతడి బావమరిది ఫోన్ ద్వారా లోన్ చెల్లించారు. అయినా.. మొత్తం డబ్బు చెల్లించాలంటూ మరోసారి వేధింపులకు గురి చేశారు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన వినోద్‌కుమార్ సోమవారం తాను ఉంటున్న ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మ హత్య చేసుకున్నాడు. స్థానికులు గమనించి పుట్టింటిలో ఉన్న భార్యకు ఫోన్‌చేసి విషయం చెప్పారు. ఆమె ఇంటికి వచ్చి చూడగా ఫ్యాన్‌కు ఉరేసుకొని వేలాడుతూ కనిపిం చాడు. విషయం తెలుసుకున్న పేట్ బషీరా బాద్ పోలీసులు ఘటనా స్థలానికి క్లూస్ టీంతో కలిసి వచ్చారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. వినోద్‌కుమార్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నట్టు పోలీసులు తెలిపారు.

బీసీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నిరంజన్‌కు శుభాకాంక్షలు

తెలంగాణ బీసీ సంక్షేమ కమిటీ చైర్మన్‌గా నియమితులైన శెట్టి నిరంజన్‌ని కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ మాజీ అధ్య క్షుడు శేరి సతీశ్‌రెడ్డి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజీవరావు, రేష్మ, అరవిందర్‌రెడ్డి, ఫణీంద్ర, రాజు, శేషగిరి రావు, రామకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

– కేపీహెచ్‌బీ కాలనీ, సెప్టెంబర్ 9

పార్టీని, ప్రభుత్వాన్ని సమన్వయం చేస్తా..

● టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్

● ఖమ్మం వరద బాధితులకు నిత్యావసరాలు తరలింపు

కుత్బుల్లాపూర్,సెప్టెంబర్ 9 : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని, ప్రభుత్వాన్ని సమన్వయం చేస్తూ ముందుకు సాగుతానని టీపీసీసీ నూతన అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బి.మహేశ్‌కు మార్ అన్నారు. ఖమ్మం వరద బాధితులకు కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంతరావు నేతృత్వంలో సుమారు రూ. 50 లక్షలతో 11 రకాల నిత్యావసర సరుకులను సోమవారం దూలపల్లిలోని మైనంపల్లి నివాసం నుంచి తరలించారు. ఆ వాహనాలను టీపీసీసీ అధ్యక్షుడితోపాటు పార్టీ నాయకులతో కలిసి ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మహేశ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజ లకు సుస్థిర పాలన అందించే దిశగా కాంగ్రెస్ పార్టీ ముందడుగు వేస్తుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు. కార్యక్ర మంలో దూలపల్లి పీఏసీఎస్ చైర్మన్ గరిశె నరేందర్‌రాజు, నాయకులు జెమ్మి దేవేం దర్, బైరి ప్రశాంత్‌గౌడ్, శివకుమార్, రాజే శ్‌తోపాటు మెదక్, మేడ్చల్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

దూలపల్లిలో మాట్లాడుతున్న టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్, చిత్రంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

ఖానామెట్ కోహినూర్‌లో సంగీత ప్రదర్శన

సిటీబ్యూరో, సెప్టెంబర్ 9(నమస్తే తెలం గాణ) : హైటెక్ సిటీ ఖానామెట్‌లోని కోహి నూర్ ప్రాజెక్టులో గణపతి నవరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మూడో రోజు కార్య క్రమంలో భాగంగా కోహినూర్ ఫెస్టివల్ కమిటీ ఆధ్వర్యంలో సంగీత విభావరి ఏర్పా టు చేశారు. అన్నమయ్య సంకీర్తనలు, జాన పద గీతాలతో ప్రతిమ శశిధర్ బృందం ఆక ట్టుకున్నది. ప్రజ్ఞా అలంకృత, సుశ్రుత, గురు ప్రసాద్, జయకుమార్ సంగీత బృందం ప్రత్యేక ఆకర్షణగా నిలవగా.. మహిధర సీతా రామశర్మ, కేవస్ రావు, సునీత కసుకుర్తి, హోప్ అడ్వర్టయింగ్ బృందం, కోహినూర్ కమిటీ సభ్యులు, నివాసితులు పాల్గొన్నారు.

పేద యువతుల పెండ్లికి ఆర్థిక సాయం

లబ్ధిదారుల కుటుంబసభ్యులతో ఎమ్మెల్యే గాంధీ

మియాపూర్, సెప్టెంబర్ 9 : పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్‌రెడ్డి సర్కారు కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. పేద యువతుల పెండ్లికి పెద్దన్నలా ఆర్థిక సాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. శేరిలిం గంపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా 111 మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం కింద మంజూరైన రూ.1,11,12,876 ఆర్థిక సాయం చెక్కులను ఎమ్మెల్యే గాంధీ సోమ వారం తన కార్యాలయంలో లబ్ధిదారుల కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద యువతుల పెండ్లి వారి తల్లిదండ్రులకు భారం కాబోదని, ప్రభుత్వం సాయం అం ది స్తున్నదన్నారు. ఆర్ఐ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు రఘునాథ్‌రెడ్డి, గౌతంగౌడ్, శ్రీని వాస్‌యాదవ్, అన్వర్ షరీఫ్, గంగాధర్, ప్రసాద్, చంద్రిక, సుప్రజ పాల్గొన్నారు.

అదృశ్యమైన బాలుడు.. తల్లిదండ్రులకు అప్పగింత

కిరణ్‌సాయిని తల్లిదండ్రులకు అప్పగిస్తున్న పోలీస్

దుండిగల్, సెప్టెంబర్ 9 : బాచుపల్లి పీఎస్ పరిధిలో ఆదివారం అదృశ్యమైన బాలుడి ఆచూకీ లభించింది. సదరు బాలుడిని పోలీ సులు అతడి తల్లిదండ్రులకు అప్పగించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకా రం.. నిజాంపేట్ మున్సిపల్ కా ర్పొరేషన్, రాజీవ్ గృహకల్పకు చెందిన బాలుడు కిరణ్‌సాయి (13) ఆదివారం ఇంట్లో చెప్పకుండా వెళ్లి తిరిగి రాలేదు. ఆందోళన చెందిన బాలుడి తల్లి కృష్ణవేణి మధ్యాహ్నం బాచుపల్లి పోలీ సులకు ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తు ప్రారంభించిన సీఐ ఉపేందర్‌రావు బాలుడి ఆచూకీ కోసం రెండు టీమ్‌లు ఏర్పాటు చేసి గాలించారు. బాలుడు ఖైరతాబాద్ వినాయ కుడి వద్ద ఉన్నట్లు గుర్తించారు. వెంటనే కిరణ్‌సాయిని అక్కడి నుంచి తీసుకువచ్చి ఆదివారం రాత్రే తల్లిదండ్రులకు అప్పగిం చారు. బాలుడి ఆచూకీని తెలుసుకున్న బాచు పల్లి పోలీసులను కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివా సరావు అభినందించారు. కాగా ఖైరతా బాద్ గణేశుడిని ప్రత్యక్షంగా వీక్షించేందుకే తాను అక్కడికి వెళ్లినట్లు బాలుడు కిరణ్ సాయి పోలీసులకు తెలిపాడు.

ఈతకు వెళ్లి.. బాలుడి మృతి

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 9: వాటర్ స్టాక్ పాయింట్‌లో ఈతకు వెళ్లిన బాలుడు నీట మునిగి మృతి చెందాడు. ఈ ఘటన గచ్చి బౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీ సుల కథనం ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన బైండ్ల వెంకటేశ్, కవిత దంప తులు. బతుకుదెరువు కోసం నగరానికి వల సొచ్చి వట్టినాగులపల్లిలో ఉంటున్నారు. కూలీ పనులు చేసుకుంటూ తమ ఇద్దరి కొడుకులతో జీవనం సాగిస్తున్నారు. ఇదిలా ఉండగా.. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 3వ తరగతి చదువుతున్న శ్రీనివాసులు ఆది వారం సెలవు కావడంతో ఆడుకునేందుకు వెళ్లాడు. ఎంతకీ తిరిగి రాకపోవడంతో తల్లి దండ్రులు అర్ధరాత్రి గచ్చిబౌలి పోలీసులను ఆశ్రయించారు. వట్టినాగులపల్లిలో వాటర్ బిజినెస్ చేస్తున్న ప్రైవేట్ వాటర్ ట్యాంకర్ల నిర్వాహకులు ఏర్పాటు చేసుకున్న వాటర్ స్టాక్ పాయింట్‌లో బాలుడి మృతదేహం కని పించింది. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారమిచ్చారు. ఆదివారం సాయంత్రం మరో ఇద్దరు పిల్లలతో కలిసి శ్రీనివాసులు వాటర్ స్టాక్ పాయింట్‌లో ఈతకు వెళ్లగా, నీటిలో మునిగి చనిపోయి నట్లు పోలీసులు తెలిపారు. మునిగిపోవ డాన్ని చూసిన ఇద్దరు పిల్లలు భయంతో ఊరి లోకి పారిపోయారు. ఎవరికీ చెప్పకపోవ డంతో విషయం తెలియరాలేదన్నారు. బాలుడి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మహిళా కండక్టర్‌పై దాడి చేసిన వ్యక్తిపై కేసు

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబర్ 9 : మహిళా కండక్టర్‌పై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమో దైంది. కేపీహెచ్‌బీ పోలీసులు తెలిపిన వివ రాల ప్రకారం.. మేడ్చల్‌లోని కేఎల్‌ఆర్ నగ ర్‌కు చెందిన బానోతు రాణి(37) ఆర్టీసీ కండ క్టర్‌గా పనిచేస్తుంది. ఆదివారం సాయంత్రం ఆమె విధులు నిర్వహిస్తున్న బస్సు పటాన్‌చె రువు నుంచి మేడ్చల్‌కు వెళ్తుండగా జీడిమెట్ల పంచశీల కాలనీ చెందిన విజయేందర్‌రెడ్డి.. కేపీహెచ్‌బీ కాలనీ వద్ద బస్సులోకి ఎక్కాడు. కండక్టర్ రాణి వద్దకు వచ్చి ముఖానికి స్కార్ఫ్ ఎందుకు కట్టుకున్నావని ముఖంపై కొట్టాడు. వెంటనే అతడిని ప్రయాణికులు పట్టుకుని కేపీహెచ్‌బీ కాలనీ పోలీసులకు అప్పగించిం చారు. నిందితుడు మద్యం సేవించాడని, కేసు దర్యాప్తు జరుపుతున్నారు.

బాలిక ఆత్మహత్య

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 9 : బాలిక ఆత్మహత్యకు పాల్పడిన సంఘ టన గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. గచ్చిబౌలి ఎస్ఐ మహేశ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబ్‌నగర్‌కు చెందిన దేవరపాగ పద్మ భర్త చనిపోవడంతో బతుకుదె రువు కోసం నగరానికి వచ్చి కూతురు (17)తో కలిసి మసీద్‌బండలో నివా సం ఉంటున్నది. బాలిక పటాన్‌చెరువు లోని ఎల్లెంకి కాలేజీలో పాలిటెక్నిక్ చదువుతున్నది. సోమవారం ఉదయం 6 గంటలకు తల్లి ఇండ్లలో పని చేసేం దుకు బయటకు వెళ్లింది. తిరిగి 7 గంటలకు వచ్చే సరికి ఇంట్లోని సీలింగ్ ఫ్యాన్‌కు బాలిక చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. కామెర్లు రావడంతో కొన్ని రోజులుగా ఇంట్లోనే ఉంటున్న ఆమె, రెండు రోజులుగా కడుపు నొప్పితో బాధపడుతున్నట్లు ప్రాథమిక సమాచారం ఉందని, పూర్తి వివరాల కోసం కేసు దర్యాప్తు చేస్తు న్నట్లు పోలీసులు తెలిపారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

మియాపూర్, సెప్టెంబర్ 9 : స్నానా నికి వేడి నీళ్లు పెట్టుకునేందుకు వెళ్లి విద్యుదాఘాతానికి గురై యువకుడు మృతి చెందిన సంఘటన మియాపూర్ ఠాణా పరిధిలో జరిగింది. మియాపూర్ సీఐ దుర్గా రామలింగప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. వెంకటలక్ష్మీకాంత్ రెడ్డి(18) మదీనాగూడలోని కల్కి గార్డె న్స్‌లో ఉంటున్నాడు. సోమవారం ఉదయం స్నానం చేసేందుకు హీటర్‌తో బకెట్‌లో వేడి నీళ్లు పెట్టే ప్రయ త్నంలో విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. గమనించిన స్థానికులు హుటాహుటిన దవాఖానకు తీసుకెళ్లగా అప్పటికే మృతిచెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ పేర్కొ న్నారు.

బాలుడు అదృశ్యం

కొండాపూర్, సెప్టెంబర్ 09 : చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బాలుడు అదృశ్యమయ్యాడు. పోలీ సులు తెలిపిన వివరాల ప్రకారం... లింగంపల్లి రైల్వేస్టేషన్ సమీపంలో రోడ్డు పక్కన నివసిస్తున్న రమేశ్, బాల మ్మ దంపతుల కుమారుడు వరుణ్ (2) గత నెల 18న అదృశ్యమయ్యా డు. ఫుట్‌పాత్‌పై తండ్రి రమేశ్‌తో పాటు పడుకున్న బాలుడు కనిపించ కుండా పోయాడని తల్లి బాలమ్మ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు. బాలుడి ఆచూకీ తెలిసిన వారు సంప్రదించాలని చందా నగర్ పోలీసులు పేర్కొన్నారు.

తెలంగాణ భాషావాది.. కాళోజీ

● హెచ్‌సీయూలో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం

కొండాపూర్, సెప్టెంబర్ 9 : గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తెలుగు శాఖ ఆధ్వర్యంలో సోమవారం పద్మవిభూ షణ్ కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకుని 'తెలంగాణ భాషా' దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు శాఖ అధ్యక్షుడు ఆచార్య పిల్లలమర్రి రాములు కాళోజీ జీవితం, వ్యక్తిత్వం, సాహిత్యంలో ఉన్న గొప్పతనాన్ని విశ్లేషించారు. తెలంగాణ భాష, యాస కోసం 'నా గొడవ' ద్వారా తన జీవితాంతంపరితపిం చారని, ఆచార్య త్రివేణి, ఆచార్య దార్ల వెంక టేశ్వర్‌రావు, ఆచార్య విజయలక్ష్మి, డాక్టర్ భూక్యా తిరుపతి, కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత రమేశ్‌నాయక్, పరి శోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాళోజీ సేవలు మరువలేనివి..

కేపీహెచ్‌బీ కాలనీ : కూకట్‌పల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో తెలంగాణ మాతృభాషా దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయుడు నరేందర్‌రెడ్డి కాళోజీ నారాయ ణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాళోజీ జయంతిని తెలం గాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం సంతోషకరమని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాణిక్యం, నజీముద్దీన్, మల్లారెడ్డి, సత్యనారాయణరెడ్డి, గాయత్రి, శర్మ, గొపాలకృష్ణ, దామోదర్‌రెడ్డి, ప్రవీన్, శ్వేత, విద్యార్థులు ఉన్నారు.

* మూసాపేట పంచశీల పాఠశాలలో తెలంగాణ భాషాదినోత్సవ వేడుకలు నిర్వ హించారు. కాళోజీ చిత్రపటానికి పూలమా లతో నివాళులర్పించి... ఆయన చేసిన సేవ లను గుర్తుచేసుకున్నారు. పాఠశాల కరస్పాం డెంట్ డి.శ్రీనివాస్, ప్రిన్సిపాల్ అనిత, ఉపా ధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సెంట్రల్ యూనివర్సిటీ ఆచార్యులు

కూకట్‌పల్లి ఉన్నత పాఠశాలలో కాళోజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న హెచ్ఎం నరేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు

నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

మియాపూర్, సెప్టెంబర్ 9 : వినా యక నిమజ్జన ఏర్పాట్లను వివేకానంద నగర్ కార్పొరేటర్ మాధవరం రోజాదే వీరంగారావు సోమవారం పరిశీలిం చారు. చిత్తారమ్మ దేవాలయ ఆవర ణలో ఏర్పాటు చేసిన తాత్కాలిక బేబీ పాండ్‌ను అధికారులతో కలిసి పరిశీ లించి వసతులపై ఆరా తీసారు. కార్య క్రమంలో ఏఈ ఆశ, గురువారెడ్డి తదితరులు పాల్గొన్నారు. వివేకానంద నగర్ డివిజన్ పటేల్‌కుంట పార్కు వద్ద వినాయక మండపంలో కార్పొరేటర్ రోజాదేవి పూజలు చేశారు.

రోడ్డుప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

● చికిత్స పొందుతున్న మరో ఇద్దరు

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 9 : పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో అశోక లేలాండ్ వాహనాన్ని అతివేగంగా నడిపి డివైడర్‌ను ఢీకొట్టడంతో ముగ్గురికి తీవ్రగాయా లయ్యాయి. వీరిలో ఒకరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందగా మరొకరు చికిత్స పొందు తున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన ధనేశ్వర్‌యాదవ్(40) నాలుగు నెలల కిందట నగరంలోని గుండ్లపోచంపల్లి లోని చెర్మాస్ కంపెనీలో రోజువారీ కూలీగా చేరాడు. ఆదివారం సెలవు కావడంతో కంపెనీకి చెందిన అశోక లేలాండ్ వాహనంలో కొంపల్లిలో కూర గాయలు తెచ్చేందుకు తనతో పాటు మరో ఇద్దరు కార్మికులను తీసుకెళ్లాడు. తిరిగి వచ్చే క్రమంలో వెనకాల వస్తున్న అంబులెన్స్‌కు దారి ఇవ్వకుండా అతివే గంతో ముందుకు వెళ్లాడు. దూలపల్లి లోని నాగార్జున డ్రీమ్ వ్యాలీ వద్ద రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్‌ను